తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

శుక్రవారం, సెప్టెంబర్ 19, 2025 | సంపుటి-1 సంచిక-278 పేజీలు- 10

The Largest Readers Local Digital Daily






# డేంజర్ స్పాట్!

## నిత్య ప్రమాదాల నిలయం సంగారెడ్డి చౌరస్తా

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో హైదరాబాద్‌ముంబై జాతీయ రహదారి పై ఉన్న చౌరస్తా ప్రమాదాలకు నిలయంగా మారింది. సిగ్నల్ వ్యవస్థ ఉన్నప్పటికీ భారీ వాహనాల అతివేగం రద్దీ ఉన్న ప్రదేశాలలో నెమ్మదిగా వెళ్లాలన్న కనీస ఆలోచన లేకుండా భారీ వాహనాలు స్పీడ్ గా రావడం, పాదచారులకు, ద్విచ క్ర వాహనదారులు, నిత్యం ఇక్కడ ప్రమాదాలకు గురవుతున్నారు. అయితే హైదరాబాదు నుండి వచ్చే వాహనాలు సంగారెడ్డి ప్రధాన చౌరస్తాకు రాగానే ఫ్రీ లెఫ్ట్ లో సైడ్ రోడ్ వెంట నేరుగా వెళ్లే వీలున్నప్పటికిని చాలామంది డ్రైవర్లకు ఇక్కడికి వచ్చిన తర్వాత ఎలా వెళ్లాలో తెలియక తికమకబడి ట్రాఫిక్ సిగ్నల్ వద్ద సంగారెడ్డి పట్టణంలోకి వెళ్లే రైట్ సైడ్ ఆగిన వాహనాల వెనుక ఆగడం వలన భారీ ట్రాఫిక్ జామ్ అవుతుంది. జహీరాబాద్ వైపు వెళ్లే ఫ్రీ లెఫ్ట్ రోడ్డులో నేరుగా వెళ్ళే వీలు ఉన్నా, వాహనాల రద్దీ, బస్సుల కొరకు చౌరస్తా రోడ్డుపైనే ప్రయాణికులు వేచి ఉండడం బస్సులు వాహనాల కొరకు వేచి ఉన్న సమయంలో ప్రమాదాల సంఖ్య ఎక్కువగా ఉంది. బస్సు షెల్టర్ లేకపోవడం, సూచిక బోర్డులు లేకపోవడం, ఫుట్ పాత్ లు, చిరు వ్యాపారులు ఆక్రమించడంతో విధిలేక ప్రజలు వాహనాల కొరకు రోడ్లపై నిలబడడం వలన తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

- అతివేగంగా వచ్చి లారీ ఢీకొనడంతో మహిళ మృతి
- గతంలో లారీ ఢీకొన్న ఘటనలో తృటిలో తప్పిన పాఠశాల బస్సుకు ప్రమాదం
- రద్దీ వేళల్లో ట్రాఫిక్ నియంత్రణపై వాహనదారుల అసహనం
- ఫ్రీ లెఫ్టుల పై ఆక్రమణ, వాహనాల పార్కింగ్
- రద్దీ వేళల్లో ట్రాఫిక్ నియంత్రణ కరవు
- పాదచారులకు, ద్విచక్ర వాహనదారులకు ప్రమాదకరంగా మారిన చౌరస్తా


వివరాలు 3 లో

సంగారెడ్డి ప్రతినిధి, (సిరి న్యూస్)

# పనితీరు బాగుంది..

- స్టేషన్ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేయాలి
- హాట్ స్పాట్లను గుర్తించాలి
- రాత్రి వేళలో నిఘా పెంచాలి
- ప్రతి దరఖాస్తును ఆన్ లైన్ లో నమోదు చేయాలి
- ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలి
- నేరాల నియంత్రణలో సిసి కెమెరాల పాత్ర కీలకం
- స్టేషన్ అధికారి, సిబ్బందిని అభినందించిన ఎస్పీ
- పుల్కల్ పోలీసు స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ పరితోష్ పంకజ్


5




# అభివృద్ధికి నిధులు కేటాయించాలి

- ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం, రోడ్ల విస్తరణకు ప్రతిపాదనలు
- నియోజకవర్గ సమస్యలపై ముఖ్యమంత్రికి వినతి పత్రం అందించిన ఆవుల రాజిరెడ్డి

ప్రజల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం


2




# దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే

- విద్యార్థుల సామర్థ్యాన్ని వెలికి తీయాలి
- భవిష్యత్ ను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే
- యువతను సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ఉంది
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి


2


# విద్యారంగం బలోపేతమే లక్ష్యంగా..

- ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య
- విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానంపై శిక్షణ అందించాలి
- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- సిబ్బంది సమయపాలన పాటించాలి
- ఇళ్ల బిల్లుల్లో జాప్యం వద్దు
- ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు మంజూరు
- జిల్లా కలెక్టర్. పి.ప్రావీణ్య
- కొండాపూర్ లో ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన కలెక్టర్
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూరిబా పాఠశాలల తనిఖీ


2




విద్యారంగాన్ని బలోపేతమే లక్ష్యంగా.. ప్రభుత్వ ముందుకు సాగుతుందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. గురువారం మండల కేంద్రమైన కొండాపూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, సామాగ్రి భద్రపరచు గది, పరిసరాలను పరిశీలించారు.

# విద్యారంగం బలోపేతమే లక్ష్యంగా..

- ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య
- విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానంపై శిక్షణ అందించాలి
- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- సిబ్బంది సమయపాలన పాటించాలి
- ఇళ్ల బిల్లుల్లో జాప్యం వద్దు
- ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు మంజూరు
- జిల్లా కలెక్టర్. పి.ప్రావీణ్య
- కొండాపూర్ లో ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన కలెక్టర్
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూరిబా పాఠశాలల తనిఖీ



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 18 (సిరి న్యూస్):** విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వ చర్యలు , ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బంది సమయ పాలన పాటించాలనిజిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. గురువారం మండల కేంద్రమైన కొండాపూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, సామాగ్రి భద్రపరచు గది, పరిసరాలను పరిశీలించారు.

ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మధ్యాహ్నం భోజనంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల పర్యవేక్షిస్తూ ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించాలని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం తయారీలో నాణ్యమైన నిత్యవసర సరుకులు, తాజా కూరగాయలను వినియోగించాలని, వంట సిబ్బంది పరిశుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాల పరిసరాలలో పారిశుద్ధ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అనంతరం మండలకేంద్రంలోని పిహెచ్ సి ఆరోగ్య కేంద్రాన్ని, ఇందిరమ్మ గృహ నిర్మాణాలను ఆకస్మికంగా సందర్శించారు.

ఈ సందర్భముగా పి హెచ్ సీ ను కలెక్టర్ తనిఖీ చేసి, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జనరల్ వార్డ్ ను పరిశీలించారు. ఆస్పత్రి కి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని ఆరా తీశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బంది సమయ పాలన పాటించాలని సూచించారు. వర్షాలు పడుతున్నందున సిజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా గ్రామాలలో జ్వర సర్వే లాంటి కార్యక్రమాలు నిర్వహించడం రీజనల్ వ్యాధులు వృద్ధి చెందకుండా ప్రజలకు అవగాహన కలిగించడం, మురుగునీరు గ్రామాల్లో నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కలెక్టర్ ఆదేశించారు.ఆస్పత్రికి అవసరమైన రిక్వైర్మెంట్ లు ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. పి హెచ్ సి కాంపౌండ్ వాల్ కు సంబందించిన వివరాలు అడిగితెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు బిల్లుల చెల్లింపు లో జప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లను పరిశీలిస్తూ నిర్మాణపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు చేయడం జరిగింది, అందులో ఎన్ని నిర్మాణాలలో ఉన్నాయో, ఎన్ని స్లాబ్ లెవల్ లో ఉన్నాయి, ఎన్ని బేస్మెంట్ లెవల్ ఉన్నాయ అని ఎంపీడీఓ ని అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ లెవల్, లెంటల్ లెవల్ వరకు పూర్తి అయిన వారికి లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యాయా అని తెలుసుకున్నారు. ఇంకా ఫోటో కాప్చర్ చేయనవి ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే చేయాలని హౌసింగ్ ఏఈ లను ఆదేశించారు. గ్రామంలో ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయి, అవి ఏ ఏ దశల్లో వున్నాయి అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి, వేణు గోపాల్, తహసిల్దార్ అశోక్, ఆత్మ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, గృహ నిర్మాణ శాఖ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే

- విద్యార్థుల సామర్థ్యాన్ని వెలికి తీయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ సెప్టెంబర్ 18 (సిరిన్యూస్):** దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.గురువారం మెదక్ మండలంలోని మంబోజిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.పాఠశాలలో ఉన్న పరిసరాలను, వంటశాలను,వాటర్ సౌకర్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఉన్న అనేక రకాల శక్తి సామర్థ్యాలను వెలికి తీసి వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.దేశ భవిష్యత్తు అంతా విద్యార్థుల చేతుల్లో ఉందని వారిని సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అని అన్నారు.విద్యార్థులతో సరదాగా ముచ్చటించి పలు ప్రశ్నలను అడిగి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధికి నిధులు కేటాయించాలి

- ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం, రోడ్ల విస్తరణకు ప్రతిపాదనలు
- నియోజకవర్గ సమస్యలపై ముఖ్యమంత్రికి వినతి పత్రం అందించిన ఆవుల రాజిరెడ్డి

**నర్సాపూర్,వెల్దుర్తి,సెప్టెంబర్ 18 (సిరి న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గురువారం జూబ్లీ హిల్స్‌లోని ఆయన నివాసంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నర్సాపూర్ నియోజకవర్గ సమస్యలు,అభివృద్ధికి సంబంధించిన అంశాలను చర్చించారు వాటిలో ప్రధానంగా మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని,అంతారం గ్రామం న కౌడిపల్లి మండలంలో కలపాలని, నర్సాపూర్ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసి నిధులు కేటాయించాలని, నర్సాపూర్ లో కోర్టు భవనం, ఎమ్మార్వో, అగ్రికల్చర్ కార్యాలయాలు చిలిప్‌చేడ్, మాసాయిపేట మండల కేంద్రాల్లో ఎమ్మార్వో, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ భవనాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

### రహదారి విస్తరణ

ఆర్ & బి శాఖ కింద రహదారి విస్తరణకు రూ.156 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు.

1. పిల్లికొట్యాల్ - చండి (ఎల్దుర్తి మార్గం) రహదారి (కిమీ 5 నుండి 25వరకు) - రూ.60 కోట్లు
2. పోతంశెట్టిపల్లి - ఎల్దుర్తి - తూప్రాన్ రహదారి (కిమీ 18) రూ.52 కోట్లు
3. చండి - కానుకుంట X రోడ్డు (కిమీ 1/5 missing link) - రూ.4 కోట్లు
4. ధర్మసాగర్ - మంగళ పర్తి రహదారి (కిమీ 13/25 వరకు) - రూ.40 కోట్లు

అదే విధంగా పంచాయతీరాజ్ శాఖ కింద రహదారులు, వంతెనల నిర్మాణానికి రూ.15 కోట్ల నిధులు మంజూరు చేయాలని

హైదరాబాద్ - మెదక్ PWD రోడ్ నుండి దౌల్తాబాద్ - చిట్కుల్ PWD రోడ్ (శీలంపల్లి వరకు),

కొనంపేట రహదారి అభివృద్ధి,

రాజీపేట్ (తిమ్మాపూర్ - జాజీ తండా మార్గం) వద్ద HLB వంతెన నిర్మాణం,

ముచ్చర్ల - ఎల్లాపూర్ రహదారి అభివృద్ధి,

పిల్లికుంట్ల తండా - దౌజా తండా రహదారి,

సికింద్లాపూర్ - లక్ష్మీనరసింహస్వామి ఆలయం రహదారి,

సీతారాంపూర్ - HMB PWD రోడ్ రహదారి,

గుండ్లపల్లి - మధిరా - నర్సాపూర్ రహదారి,

రుస్తంపేట్ - రామచంద్రాపురం రహదారి అభివృద్ధి ప్రతిపాదనలు ఉన్నాయి.

అదే విధంగా నర్సాపూర్ నియోజకవర్గంలో



హయాంలో ప్రతిపాదించిన పలు రోడ్ల నిర్మాణాలను త్వరితగతిన మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

వంటి సమస్యలపై వినతి పత్రం అందించారు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని ఆవుల రాజిరెడ్డి హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు



# డేంజర్ స్పాట్!




## నిత్య ప్రమాదాల నిలయం సంగారెడ్డి చౌరస్తా

- అతివేగంగా వచ్చి లారీ ఢీకొనడంతో మహిళ మృతి
- గతంలో లారీ ఢీకొన్న ఘటనలో తృటిలో తప్పిన పాఠశాల బస్సుకు ప్రమాదం
- రద్దీ వేళల్లో ట్రాఫిక్ నియంత్రణపై వాహనదారుల అసహనం
- ఫ్రీ లెఫ్టుల పై ఆక్రమణ, వాహనాల పార్కింగ్
- రద్దీ వేళల్లో ట్రాఫిక్ నియంత్రణ కరవు
- పాదచారులకు, ద్విచక్ర వాహనదారులకు ప్రమాదకరంగా మారిన చౌరస్తా

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 18 (సిరి న్యూస్)**: సంగారెడ్డి జిల్లా కేంద్రంలో హైదరాబాద్ ముంబై జాతీయ రహదారి పై ఉన్న చౌరస్తా ప్రమాదాలకు నిలయంగా మారింది. సిగ్నల్ వ్యవస్థ ఉన్నప్పటికీ భారీ వాహనాల అతివేగం రద్దీ ఉన్న ప్రదేశాలలో నెమ్మదిగా వెళ్లాలన్న కనీస ఆలోచన లేకుండా భారీ వాహనాలు స్పీడ్ గా రావడం, పాదచారులకు, ద్విచక్ర వాహనదారులు, నిత్యం ఇక్కడ ప్రమాదాలకు గురవుతున్నారు. అయితే హైదరాబాదు నుండి వచ్చే వాహనాలు సంగారెడ్డి ప్రధాన చౌరస్తాకు రాగానే ఫ్రీ లెఫ్ట్ లో సైడ్ రోడ్ వెంట నేరుగా వెళ్లే వీలున్నప్పటికిని చాలామంది డ్రైవర్లకు ఇక్కడికి వచ్చిన తర్వాత ఎలా వెళ్లాలో తెలియక తికమకబడి ట్రాఫిక్ సిగ్నల్ వద్ద సంగారెడ్డి పట్టణంలోకి వెళ్లే రైట్ సైడ్ ఆగిన వాహనాల వెనుక ఆగడం వలన భారీ ట్రాఫిక్ జామ్ అవుతుంది. జహీరాబాద్ వైపు వెళ్లే ఫ్రీ లెఫ్ట్ రోడ్డులో నేరుగా వెళ్ళే వీలు ఉన్నా, వాహనాల రద్దీ, బస్సుల కొరకు చౌరస్తా రోడ్డుపైనే ప్రయాణికులు వేచి ఉండడం బస్సులు వాహనాల కొరకు వేచి ఉన్న సమయంలో ప్రమాదాల సంఖ్య ఎక్కువగా ఉంది. బస్సు షెల్టర్ లేకపోవడం, సూచిక బోర్డులు లేకపోవడం, ఫుట్ పాత్ లు, చిరు వ్యాపారులు ఆక్రమించడంతో విధిలేక ప్రజలు వాహనాల కొరకు రోడ్లపై నిలబడడం వలన తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. జహీరాబాద్ నుండి సంగారెడ్డి మీదుగా హైదరాబాద్ వెళ్లే వాహనాలు మల్కాపూర్ బ్రిడ్జి పైకి వచ్చి వేగంగా సంగారెడ్డి చౌరస్తాలోకి భారీ వాహనాలు లారీలు దూసుకు రావడంతో ఒక్కసారిగా చౌరస్తా వద్ద ఉన్న రద్దీ కారణంగా పలు



వాహనాలు కంట్రోల్ గాక ప్రమాదాలకు గురైన సంఘటనలు నిత్యం జరుగుతూ ఉంటాయి. గతంలో పాఠశాల విద్యార్థుల బస్సును భారీ వాహనం ఢీకొన్న సంఘటన మరువకముందే గురువారం రోడ్డు దాటుతున్న మహిళను భారీ వాహనం అతివేగంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. హైదరాబాద్ నుండి సంగారెడ్డి పట్టణంలోకి వచ్చే పలు వాహనాలు సిగ్నల్ వద్ద మలుపు తిరిగి పట్టణంలోకి ప్రవేశించే మార్గం వద్ద ఎడమవైపు హోటల్ వద్ద ఆటో స్టాండ్ ఉండడం, వ్యాపార వాణిజ్య సముదాయాల ముందు ఇష్టారాజ్యంగా వాహనాలు పార్కింగ్ చేయడం వలన ఎక్కువగా రద్దీ సమయాలలో ట్రాఫిక్ జామ్ సమస్యలు ప్రతిరోజు తలెత్తుతున్నాయి. సంగారెడ్డి పట్టణంలో నుండి హైదరాబాద్ వెళ్లే వాహనాలు ఫ్రీ లెఫ్ట్ నుండి హైదరాబాద్ మార్గంలో వెళ్లే సమయంలో వ్యాపార వాణిజ్య సముదాయాల వారు ఫ్రీ లెఫ్ట్ రోడ్డులో వాహనాలు నిలవడం వలన హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులు ప్రయాణ ప్రాంగణం లేక రోడ్డుపైన నిలబడి హైదరాబాద్ వెళ్లడానికి వాహనాల కోసం ఎదురు చూస్తున్న సమయంలో ఉదయం రద్దీ వేళలో సాయంత్రం ఇళ్లకు వెళ్లే సమయాలలో తరచూ వాహనాల నియంత్రణ సరిగా లేకపోవడం సిగ్నల్ వ్యవస్థను పాటించకపోవడం వలన నిత్యం సంగారెడ్డి చౌరస్తాలో ప్రమాదాలు జరుగుతా ఉన్నాయి. సంగారెడ్డి చౌరస్తా లో రాత్రి వేళల్లో 10 దాటిన తర్వాత అన్ని వైపుల కొన్ని నిమిషాల పాటు రెడ్ సిగ్నల్ అలాగే ఉండడంతో ముందుకు వెళ్లాలా ఆగిపోవాలా..? అనేది అర్థం కాక ఎవరికి తోచిన విధంగా వారు వెళ్లడం వలన రాత్రి సమయాలలో సైతం సంగారెడ్డి చౌరస్తా వద్ద ప్రయాణం ప్రమాదకరంగా మారింది.

### పాదచారులకు, ద్విచక్ర వాహనదారులకు ప్రమాదకరంగా మారిన చౌరస్తా

ఒకవైపు భారీ వాహనాలు, ఒకవైపు భారీ లారీలు, స్పీడ్ గా వచ్చే లగ్జరీ టూరిస్ట్ బస్సులు, నిత్యం హైదరాబాద్ ముంబాయి 165 జాతీయ రహదారిలో ప్రయాణిస్తున్నప్పుడు ఒకవైపు నుండి మరొకవైపుకు దాటే పాదచారులు మహిళలు చిన్నారులకు ఈ చౌరస్తా ప్రమాదకరంగా మారింది. ప్రధానంగా ఎన్ హెచ్ 165 హైదరాబాద్ - ముంబాయి కావడంతో ఈ రహదారిపై రోజుకు వేల సంఖ్యలో పెద్ద వాహనాలతో పాటు ఇతర కార్లు, ద్విచక్ర వాహన దారులు రాకపోకలు సాగిస్తుంటారు. నెల రోజుల వ్యవధిలోనే పలు రోడ్డు ప్రమాదాలు కూడా జరిగిన సంఘటనలు ఉన్నాయి. ప్రస్తుతానికి ఒక ట్రాఫిక్ కానిస్టేబుల్ తో ట్రాఫిక్ కంట్రోల్ చేయించేలా పోలీసులు కృషి చేస్తున్నా అది అంతగా ఫలించడం లేదు. నిత్యం పలు సంఘటనలు జరుగుతున్న ఉన్నతాధికారులు ఇప్పటికైనా వాహనదారులకు పాదచారులు మాదాల బారిన పడకుండా రక్షణ చర్యలు తక్షణమే చేపట్టి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని పాదచారులు, వాహనదారులు కోరుతున్నారు.

### రోడ్డుపైనే పార్కింగ్ తో ట్రాఫిక్ కు ఇబ్బందులు రెట్టింపు

సంగారెడ్డి చౌరస్తా రద్దీగా ఉండే ప్రదేశం. హైదరాబాద్ ముంబై జాతీయ రహదారి కావడంతో నిత్యం వేలాది మంది ప్రయాణికులు రాకపోకల ను సాగిస్తుంటారు. సంగారెడ్డి చౌరస్తాపై హోటళ్లతో పాటు పలు వ్యాపార సమూహాలు ఉన్నాయి. దుకాణాలకు వచ్చే కొనుగోలుదారులు తమ కార్లు, బైక్ లను రోడ్డుకు ఆనుకునే నిలిపి వేస్తుండ టంతో ట్రాఫిక్ కు ఇబ్బందులు తలెత్తు తున్నా యి. వ్యాపార సముదాయాల నిర్వాహకులు వారి షాపుల ఎదుట వాహన పార్కింగ్ కు స్థలం కేటాయించక హైవే ట్రాఫిక్ కు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. రోడ్డుపై నే వాహనాలు పార్కింగ్ తో ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయి. రెండు ప్రధాన హోటళ్లు ఈ చౌరస్తాపైనే ఉండడంతో అక్కడ మొత్తం రద్దీగా ఉంటోంది. అయితే ఈ హోటళ్లకు వచ్చే ప్రజల వాహనాలకు పార్కింగ్ లేకపోవడం చాలా ఇబ్బందిగా మారుతోంది. సెల్లార్ పార్కింగ్ ఉన్నా ఎక్కువ మంది వాహనదారులు రోడ్డుపైన వాహనా లను నిలిపివేస్తున్నారు. పోలీసు అధికారులు హోటల్ యాజమానులపై చర్యలు తీసుకొని ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

### సంగారెడ్డి చౌరస్తాలో ఘోర రోడ్డు ప్రమాదం మహిళ అక్కడికక్కడే మృతి

సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో సిగ్నల్ పడ్డా కూడా లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో లారీని అతివేగంగా నడపడం వలన లారీ ముందు ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులను ఢీకొట్టడం జరిగింది. ఈ ఘటనలో సదాశివపేటకు చెందిన విజయలక్ష్మి (56) లారీ వెనుక భాగంలో టైర్ కింద పడి శరీరం నుజ్జునుజ్జై అక్కడికక్కడే మృతి చెందింది. మరో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. గాయపడ్డ ఇద్దరు వ్యక్తులను సంగారెడ్డి రూరల్ పోలీసులు ఆసుపత్రికి తరలించారు. అలాగే ఈ ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ను అదుపులోకి తీసుకొని సంగారెడ్డి రూరల్ పోలీసులు పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ క్రమంలో భాగంగా జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అవ్వగా ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ జామ్ ను పునరుద్ధరించారు.



# సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

- సునితా లక్ష్మారెడ్డి



**నర్సాపూర్ ,సెప్టెంబర్ 18 (సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండగ సంబరాలలో భాగంగా గురువారం హైదరాబాద్ లో బీ ఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన బతుకమ్మ కార్యక్రమంలో. నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి పాల్గొన్నారు ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండగ అని కుల వర్గ భేదాలు లేకుండా పది రోజులపాటు జరుపుకునే బతుకమ్మ పండగ అందరు పూలతో దేవుళ్ళను పూజిస్తారు మన తెలంగాణలో పూలను ఒకటిగా చేర్చి పూజించే సాంప్రదాయ పండగ బతుకమ్మ పండుగ అని పూలను పూజించి ప్రకృతిని ఆరాధించి పసుపు ముద్దని చేసి నిండు మనస్సుతో గౌరమ్మను కొలిచే బతుకమ్మ పండగ తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రతీ ఒక్క మహిళ పాల్గొని బతుకమ్మ ఆటపాటలు బోనాలతో మన తెలంగాణ ఉద్యమంలో పాల్గొనడం తో దేశ విదేశాల్లో గుర్తింపు రావడం జరిగిందన్నారు, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా ఆమోదించారు అని అన్నారు.



# దొంగకు రెండు సంవత్సరాలు జైలు శిక్ష

- ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఎస్ఐ పాండు



**దోల్ సెప్టెంబర్ 18 (సిరిన్యూస్)** :ఆందోల్ నియోజక వర్గం జోగిపేట లో దొంగకు ఓ దొంగతనం కేసులో రెండు సంవత్సరాల జైలు శిక్ష పదివేల రూపాయలు జరిమానా విధించిన కోర్టు. ఆందోల్ నియోజకవర్గం జోగిపేట పట్టణంలో రాంసాన్ పల్లి చెందిన మహిళ మెడలో నుంచి నిందుతుడు కుల్జిత్ సింగ్ గొలుసు దొంగలించాడు. అది తెలుసుకున్న జోగిపేట ఎస్ ఐ పాండు, దొంగను పట్టుకొని అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. జోగిపేట క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు కుల్జిత్ సింగ్ కి రెండు సంవత్సరాలు జైలు శిక్ష రూ.10,వేల జరిమానా విధించింది. ప్రస్తుత ఇన్విస్టిగేషన్ ఆఫీసర్ ఎస్ ఐ పాండు, పి పి స్వాతి, సి డి ఓ అశోక్, పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**సదాశివపేట. సెప్టెంబర్ 18 (సిరి న్యూస్) :** సదాశివపేట పట్టణంలోని ప్రభుత్వజూనియర్ కళాశాల ఇంటర్1973- 75 బ్యాచ్ మరియు ఎస్ఎస్సి1972-73 బ్యాచ్ విద్యార్థులు ప్రైవేట్ రెస్టారెంట్లో పూర్వ విద్యార్థులఆత్మీయ సమ్మేళన కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చదువులు నేర్పిన గురువులు గురునాథ్ రెడ్డి,వేమారెడ్డి, ప్రభాకర్, వేణు గోపాల్, లక్ష్మయ్య, రామచంద్ర రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రామచంద్రయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాల సుమలత,ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్ లు హాజరైనారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమం నిర్వహించి అనంతరం గురువులను శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు గురువులు మాట్లాడుతూ విద్యతోనే విలువలు పెరుగుతాయని, చదువులు నేర్పిన గురువులను గుర్తించి పూర్వ సమ్మేళనం కార్యక్రమం ద్వారా సన్మానించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఎక్కడ ఉన్నా ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినవారు కటకం రమేష్, బక్క ప్రభు, అర్జున్ రావు, పురం సుధాకర్, రామ్ రెడ్డి. నారాయణరెడ్డి. వీరేందర్, మనోహర్ శర్మ,అశోక్, బుచ్చి రాములు,వీర్ శెట్టి, విట్టల్ రెడ్డి,మల్లప్ప వీరమణి, లలిత,అరుణ,ఉమారాణి, ప్రమీల పాల్గొన్నారు.

# పరిహారం చెల్లించాలి



**ఝరాసంగం సెప్టెంబర్ 18 (సిరి న్యూస్) :** తమ భూములలో పవర్ గ్రిడ్ యజమాన్యం నెల కొల్పుతున్న విద్యుత్ టవర్లకు మార్కెట్ ధరలకు అనుగుణంగా పరిహారం చెల్లించాలని గురువారం స్థానిక తహసిల్దార్ తిరుమల రావుకు భూ బాధితులు వినతిపత్రం అందించారు. మండల పరిధిలోని అనంత్ సాగర్, చీలమామిడి, జీర్లపల్లి, బోరేగావ్, గుంత మర్పల్లి, కంబాలపల్లి, నర్సాపూర్, తుమ్మన్ పల్లి, గంగాపూర్ గ్రామ శివారులలో నెలకొల్పుతున్న హై టెన్షన్ విద్యుత్తు టవర్లకు ఒక గుంటకు రూ. 5 లక్షల చొప్పున చెల్లించాలని రైతులు కోరారు. ఒక్కో టవర్కు సుమారు ఆరు గుంటల భూమి అవసరం ఉందని, ఈ టవర్లు నెలకొల్పడం ద్వారా తమ భూముల విలువలు తగ్గిపోవడమే కాకుండా పంటలు పండించడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. వినతి పత్రం అందించిన వారిలో నాగేందర్ పాటిల్, సంగమేశ్వర్, నర్సింలు, సిద్ధప్ప, లక్ష్మారెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఎంఆర్ఐ స్కానింగ్ మెషిన్ ను ఏర్పాటు చేయాలి

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 18 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో ఎం ఆర్ ఐ స్కానింగ్ మిషను ఏర్పాటు చేయాలని సిపిఐ సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో సిపిఐ, ఏఐటియుసి బీజేఆర్ఎస్ఎస్, ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం ఏ రెహమాన్ మాట్లాడుతు సంగారెడ్డి జిల్లా ఆసుపత్రికి దూర ప్రాంతమైన నారాయణఖేడ్ న్యాల్కల్ కాకుండా పక్కజిల్లా అయినా వికారాబాద్ బీదర్ నుండి కూడా రోగులు వచ్చే పరిస్థితి ఉంది. రోజుకు 1600 నుండి 2000 మంది అవుట్ పేషెంట్లు ఉంటారు. వందల సంఖ్యలో ఆసుపత్రిలో చేరే పరిస్థితి ఉంటుంది. పేద మధ్య తరగతి ప్రజలకు ఎమ్మారై మిషన్ లేకపోవడం వల్ల వారు వైద్యం చేయించుకునే పరిస్థితి లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సంగారెడ్డి లో మెడికల్ కళాశాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మేము హర్షిస్తున్నాము. అలాగే ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఎం ఆర్ ఐ స్కానింగ్ మిషన్ ఏర్పాటు చేయాలి గతంలో సిటీ స్కాన్ కొరకు ఉద్యమాలు నిర్వహించి సిటీ స్కాన్ సంగారెడ్డి జిల్లా ఆసుపత్రిలో సాధించుకున్నాము. అయితే ప్రైవేటు స్కానింగ్ సెంటర్లతో అధికారులు కుమ్మక్కై సిటీ స్కాన్ తీసిన అనంతరం వారి చేతికి ఫిలిం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. నేరుగా డాక్టర్ల ఫోన్లకే పిక్చర్ తీసి వాట్సాప్ చేయడం జరుగుతుంది. కావున పేషెంట్ల చేతికి ఇచ్చే విధంగా వైద్యశాఖ అధికారులు ఏర్పాటు చేయాలి. ఈ సందర్భంగా ఎం ఆర్ ఐ సాధన సమితి ఏర్పాటు చేయడం జరిగింది. కన్వీనర్ గా ఎం ఏ రెహమాన్, కో కన్వీనర్ గా వేణుగోపాల్, వెంకట్రాజ్యం, జి మల్లయ్య, శ్రీధర్ మహేంద్ర, బంగారు కృష్ణ, ఆర్ లక్ష్మి, మహబూబ్ ఖాన్, పోతురాజు పవన్, అడ్వకేట్ రామచందర్, కాశీనాథ్, చిరంజీవి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.




## పదోన్నతులలో మిగిలిన పోస్టులను
# భర్తీచేయాలి



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 18 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ను కలిసి పదోన్నతులలో మిగిలిపోయిన పోస్టులను తదుపరి సీనియారిటీ అభ్యర్థులతో భర్తీ చేయాలనీ ఎస్సి ఎస్టి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దాపురం దుర్గయ్య వినతిపత్రం ఇచ్చారు. అలాగే వర్క్ అడ్జస్ట్మెంట్ లో పారదర్శకత పాటించి అవసరం ఉన్న స్కూల్స్ లకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలనీ మనవి చేశారు.ఈ అంశాలకు సానుకూలంగా స్పందించిన విద్యాశాఖాధికారికి ధన్యవాదములు తెలపడం జరిగింది. పాల్గొన్న వారిలో మునిపల్లి మండల కార్యదర్శి రవీందర్ ఉన్నారు.

# యాత్ర దానం బస్సుల పోస్టర్ ఆవిష్కరణ



**జహీరాబాద్. సెప్టెంబర్ 18 (సిరి న్యూస్) :** భక్తుల ఆధ్యాత్మిక యాత్రలకు మద్దతుగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేకమైన యాత్ర దానం బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చింది ఈ బస్సులు వివిధ పుణ్యక్షేత్రాల కు మరియు విహారయాత్రలకు వైజ్ఞానిక యాత్రలకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు మరియు కార్పొరేట్ సంస్థలు ఎవరైనా ఈ యాత్ర దానం ద్వారా భక్తుల కు యాత్ర దానం చేయవచ్చునని తెలిపారు .జహీరాబాద్ డిపో మేనేజర్ టి స్వామి గారు స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ శివలింగం గారి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేసినారు. స్థానిక పోలీస్ ఇన్స్పెక్టర్ శివలింగం గారు మాట్లాడుతూ ఈ యొక్క యాత్ర దానం చాలా మంచి కార్యక్రమం అని తెలిపారు . డిపో మేనేజర్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ యాత్రాదానం "మానవ సంబంధాల వారధి" "మానవత్వపు బహుమతి" అనే కార్యక్రమాన్ని ఎండి గారు శ్రీ సజ్జనార్ గారు ఈ యొక్క ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు అని తెలిపారు టి జిఎస్ఆర్టిసి ఈ కార్యక్రమంలో భాగస్వాములుగా మారేందుకు దాతలు సేవా సంస్థలు మరియు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలని కోరారు యాత్రాదానం చేయదలచిన వారు స్థానిక డిపో మేనేజర్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీ ప్రవీణ్ కుమార్ గారు మరియు డిపో సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# పనితీరు బాగుంది

- పుల్కల్ పోలీసు స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 18 (సిరి న్యూస్) :**<వార్షిక తనిఖీలలో భాగంగా పుల్కల్ పోలీసు స్టేషన్ ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సందర్శించారు. ఈ సందర్భంగా పుల్కల్ పోలీసు గౌరవ వందనం స్వీకరించి, డిఎస్పీ తో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం స్టేషన్ పరిసరాల శుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డుల మెంటేనేన్స్ ను పరిశీలించారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేస్తూ కిట్ ఆర్టికల్స్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న, కేసులో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డు లను తనఖీ చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేయాలని, ఆస్థి సంబంధిత నేరాలకు సంబంధించి, అధిక నేరాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ లు గా గుర్తించి, పగలు, రాత్రి బీట్ డ్యూటీల ద్వారా నిఘా కట్టుదిట్టం చేయాలని సూచించారు. రిసిప్షన్ సిబ్బంది స్టేషన్ కు వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ లో నమోదు చేయాలని, ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని అన్నారు. విలేజ్ పోలీసు అధికారులు తమకు కేటాయించిన విలేజ్ పై పూర్తి అవగాహన ఉండాలని, గ్రామ పెద్దలతో యువతతో సత్ సంబంధాలను కలిగి ఉండాలని అన్నారు. స్టేషన్ పరిదిలో గల రౌడీ, సస్పెక్ట్ హిస్టరీ షీటర్లను చెక్ చేస్తూ ఆన్లైన్ రికార్డు లో నమోదు చేయాలన్నారు. అనుమానిత వ్యక్తులను పాపిలోన్ డివైస్ ను వినియోగించి, వేలిముద్రాలను చెక్ చేస్తూ.. పాత నేరస్తులను గుర్తించాలని అన్నారు. నేరాల అదుపులో, జరిగిన నేరాలను ఛేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ.. ప్రజలే స్వచ్ఛందంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం పుల్కల్ మండల పరిదిలో ఎం హెచ్ -161 రోడ్డు పై అధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న (బ్లాక్ స్పార్ట్) ను ఎస్పీ ప్రత్యేకంగా సందర్శించి, వాహనాల వేగం అదుపునకు ర్యాంబుల్ స్ట్రిప్స్, ఇసుక డ్రమ్ములు ఏర్పాటు చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ తనిఖీ లలో ఎస్పీ వెంబడి సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, జోగిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్, ఎస్ఐ విశ్వజన్ లు ఉన్నారు.



# సేవా పక్వాడ్ కార్యక్రమం



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 18 (సిరి న్యూస్) :** భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ 1 , 2 ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు కసిని వాసు, దోమల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని స్నేహ నగర్ లోని హనుమాన్ మందిరంలో నరేంద్ర మోడీ జయంతి సందర్భంగా సేవా పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ భారత్ నిర్వహించడం జరిగింది. మందిరంలోని పిచ్చి మొక్కల్ని చెత్తాచెదారాన్ని తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప, బిజెపి రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్ పాండే మాట్లాడుతూ నరేంద్ర మోడీ జయంతిని పురస్కరించుకొని జాతీయ రాష్ట్ర పార్టీకి పిలుపు మేరకు సంగారెడ్డి పట్టణం లోని హనుమాన్ దేవాలయంలో పిచ్చి మొక్కలను చెత్తా చెదారాన్ని తొలగించడం జరిగిందని, దేశవ్యాప్తంగా స్వచ్ఛభారత్ సేవా పక్వాడ్ సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి స్వచ్ఛభారత్ కన్వీనర్ ద్వారక రవి పట్టణ అధ్యక్షులు కసిని వాసు, దోమల విజయ్ కుమార్, తులసి, ప్రకాష్ రెడ్డి, అజయ్, శ్రీనివాస్ రెడ్డి, ద్వారక శివ, మురళీధర్ రెడ్డి, గుర్నాథ్, గోవింద్, బాబా చారి, లింగమూర్తి, బుర్ర ప్రవీణ్ యాదవ్, శ్రీకాంత్, సాయి రెడ్డి, చిన్న, రాము, తేజస్విని, లక్ష్మి, శివ, క్రాంతి శర్మ పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు శిక్షణ తరగతులు



**నారాయణఖేడ్ సెప్టెంబర్ 18 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో గురువారం పోషణ్ పక్వాడి కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు నారాయణఖేడ్ ప్రాజెక్టు పరిధిలో ట్రైనింగ్ క్లాసెస్ శిక్షణ తరగతులను నిర్వహించరు. గర్భిణీ స్త్రీలకు పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలియజేశారు. యాప్స్ పైన కూడా మూడు రోజులపాటు ట్రైనింగ్ ఎగ్జామ్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# 41వ సారి రక్తదానం

**సదాశివపేట. సెప్టెంబర్ 18 (సిరి న్యూస్) :** రక్తదానం మహాదానమని ప్రమాదంలో ఉన్న తోటి వారి ప్రాణాలు కాపాడే రక్తమేనని అన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు కోడూరు శరత్ చంద్ర అన్నారు. రక్తదానం రక్తనిదికి అందజేశారన్నారు. ఈ సందర్భంగా కోడూరు శరత్ చంద్ర మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం మహా గొప్పదని, ఎవరైనా ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయాలన్నారు. రక్త దానం చేసినట్లయితే మన శరీరంలో కొత్త రక్తం కూడా రావడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో అన్న ఫౌండేషన్ ద్వారా మరెన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.



# సీఎం హామీ నీటిలో తేమ లాంటిది

- సిగాచీ పరిశ్రమ బాధిత కుటుంబాలకు 30 రోజుల్లో పరిహారం అందిస్తామన్న సీఎం హామీ 80 రోజులైనా పూర్తి పరిహారం అందలేదు
- పూర్తి నష్టపరిహారం ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
- యాజమాన్యం బాధిత కుటుంబ సభ్యులతో జాయింట్ మీటింగ్ వెంటనే ఏర్పాటు చేయాలి
- బాధిత కుటుంబాలకు పూర్తి పరిహారం అందే వరకు ప్రభుత్వ ప్రత్యేక అధికారిని నియమించాలి
- బాధిత కుటుంబాలకు పూర్తి పరిహారం ఇవ్వకపోతే పరిశ్రమను ముట్టడిస్తాం
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్



**నారాయణఖేడ్ సెప్టెంబర్ 18 (సిరి న్యూస్) :** సిగాచీ పరిశ్రమ బాధిత కుటుంబాలకు 30 రోజుల్లో పరిహారం అందజేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించి 80 రోజులైనా పూర్తి పరిహారం అందలేదని, బాధిత కుటుంబాలు పరిహారం కోసం యాజమాన్యం ప్రభుత్వ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని, కానీ పట్టించుకునే వారే లేరని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు.. ఈరోజు పాశమైలారంలో సిగాచీ పరిశ్రమ బాధిత కార్మిక కుటుంబ సభ్యులతో సిఐటియు నేత అతిమేల మానిక్ సమావేశమయ్యారు.. బాధిత కుటుంబ సభ్యులు వారి బాధలు కష్టాలు చెప్పుకుంటూ కన్నీళ్ళ పర్యంతం అయ్యారు.. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ సిగాచీ పరిశ్రమల్లో ఘోర ప్రమాదం జరిగి 80 రోజులు అయినా బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందించడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారని అన్నారు.. స్వయాన సీఎం రేవంత్ రెడ్డి గారే హామీ ఇచ్చినా జిల్లా అధికారులు కార్మిక శాఖ హామీ అమలు చేయాలని ప్రశ్నించారు.. కార్మికుల అంటే లెక్క లేదని అన్నారు. కోటి రూపాయలుమ పరిహారం ప్రకటించి కేవలం 25 లక్షలు మాత్రమే ఇచ్చారని అన్నారు. పూర్తిస్థాయి పరిహారం వెంటనే బాధిత కుటుంబాలకు ఇవ్వాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ప్రభుత్వ అధికారులు యాజమాన్యం స్పందించకపోతే పరిశ్రమను ముట్టడిస్తామని అన్నారు. బాధిత కార్మిక కుటుంబ సభ్యులతో యాజమాన్యంతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని, సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ప్రత్యేక ప్రభుత్వ అధికారులు నియమించాలని డిమాండ్ చేశారు. గాయపడిన క్షతగాత్రులకు అందరికీ పూర్తి నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని, ప్రమాదం నుండి బయటపడిన కార్మికులకు ఉపాధి లేక రోడ్డున పడ్డారని వారికి ప్రతినెల యాజమాన్యం రెగ్యులర్ జీతాలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కార్మిక కుటుంబాలకు న్యాయం జరిగేంత వరకు సిఐటియు అండగా ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు రాజు బాధ్యత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వర్క్ షాప్




**సదాశివపేట. సెప్టెంబర్ 18. (సిరి న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల సదాశివపేట వృక్ష శాస్త్ర విభాగం , డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ, కృషి విజ్ఞాన కేంద్రం జహీరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో చిరు ధాన్యాలు , సేంద్రియ వ్యవసాయ పద్ధతులు అనే అంశం పై ఒక రోజు కార్యశాలను నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో సిరిధాన్యాల పోషక విలువ, పర్యావరణానికి అనుకూలత, సేంద్రీయ వ్యవసాయానికి అవలంబించాల్సిన మార్గదర్శకాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించడం జరిగింది. వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తలు తమ అనుభవాలను, జ్ఞానాన్ని పాల్గొన్న విద్యార్థులు మరియు అధ్యాపకులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీకి చెందిన కృషి విజ్ఞాన కేంద్రం అధికారులు హాజరై, సేంద్రీయ పద్ధతుల ప్రాముఖ్యతను వివరించారు. ఈ శిబిరం ద్వారా విద్యార్థులు వ్యవసాయ రంగంలో పాతపద్ధతుల ప్రాధాన్యతను, సుస్థిర మరియు ఆరోగ్యకరమైన వ్యవసాయ విధానాల ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. సిటీ అఫ్ టెర్రస్ గార్డెనింగ్ గ్రూప్ సభ్యులు విద్యార్థులకు మిద్దె తోటల పెంపకంపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. జి. బంగ్లా భారతి, వర్క్ షాప్ కన్వీనర్ డా. యన్. సిద్దులు , కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రమేష్, డా. స్నేహలత, శైలజ, కళాశాల అధ్యాపకులు శకుంతల, మురళి కృష్ణ, శరవయ్య, సావిద్య, మంజుల, శంకరయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు శాంతి నగర్ లో అన్నదానం



**పటాన్ చెరు, సెప్టెంబర్ 18 (సిరి న్యూస్) :** పటాన్ చెరు శాసన సభ సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జన్మ దినం సందర్భంగా శుక్రవారం నాడు శాంతినగర్, శ్రీనగర్ కాలనీ వాసులకు మధ్యాహ్నం 12:30 కి శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో టెంపుల్ కాంట్రాక్టర్ స్వామి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్ధ ప్రసాదాలు తీసుకోగలరని వారు కోరుతున్నారు.

# యూరియా కోసం ఆందోళన చెందొద్దు

- రైతులకు సరిపడా యూరియా సరఫరా చేస్తాం
- జిల్లా వ్యవసాయాధికారి డా. శివప్రసాద్



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 18 (సిరి న్యూస్) :** యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయాధికారి డా.శివప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు జిల్లాలో యూరియా సరఫరా జరుగుతున్న తీరుపై వ్యవసాయ శాఖ అధికారులు, పర్యవేక్షణ నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లాలో 38873 మెట్రిక్ టన్నుల యూరియాకి ఇప్పటివరకు 31111 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయినట్లు ఆయన తెలిపారు.మండలాల లో 514 మెట్రిక్ టన్నుల యూరియా డీలర్ల వద్ద నిల్వ ఉండగా, మార్క్ఫెడ్ శాఖ వద్ద బఫర్ స్టాక్ యూరియా 333 ఉన్నట్లు తెలిపారు. జిల్లాకు 6912 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రావాల్సి ఉందన్నారు. ఈ నెల ఆఖరి వరకు యూరియా సరఫరా అవుతుందని తెలిపారు. రైతులకు జిల్లాలోని అన్ని వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు రైతులకు టోకెన్లు అందజేసి యూరియా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. టోకెన్లు తీసుకున్న రైతులకు మాత్రమే డీలర్లు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి తెలిపారు.

# కాంగ్రెస్ పాలనలో పండగ పూట పస్తులుండాలా



- పెండింగ్ లో ఉన్న రెండు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలి
- సీఐటీయూ జిల్లా ఉపాధ్య క్షులు మహేందర్ రెడ్డి

**శివంపేట్ సెప్టెంబర్ 18 ( సిరి న్యూస్) :** శివ్వంపేట మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు పెండింగ్ లో ఉన్న రెండు నెలల వేతనాలు చెల్లించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ, మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు మండల వ్యాప్తంగా వందమందికి పైగా గ్రామపం చాయతీ కార్మికులు పనిచేస్తున్నారని వీరిలో అత్యధికులు ఎస్సీ ఎస్టీ, బీసీ వారే ఉన్నారు అనిఅన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన పండుగ దసరా అని వేతనాలు పెండింగ్లో ఉండడం వలన దసరాను జరుపుకోలేని పరిస్థితిలో గ్రామ పంచాయతీ కార్మికులు ఉన్నారని. రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప కనీసం గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించలేని పరిస్థితిలో ఉందని ఆయన అన్నారు. గొప్పలు చెప్పుకోవడం కాదు అన్ని ఆచరణలో కార్మికుల జీతాలు ఇతర సమస్యలు పరిష్కరించడంలో ఉండాలని ఆయన అన్నారు. వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల రెండు నెలల వేతనాలు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనేకసార్లు అధికారుల ద్వారా ప్రభుత్వానికి వేతనాల విషయాన్ని తెలియ జేయడం జరిగిందని అయినా దున్నపోతు మీద వర్షం పడినట్లుగా ప్రభుత్వం వ్యవహారం ఉందని ఆయన అన్నారు. వెంటనే పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో అన్ని గ్రామాలలో విధులను బహిష్కరిస్తామని ఆయన హెచ్చరించారు. ధర్నానంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ మండల కార్యదర్శి శంకర్, బాలకృష్ణ, స్వామి, బిక్షపతి, నర్సింలు, పద్మ, శ్రీకాంత్, ఆగమయ్య, కిష్టయ్య మరియు మండలంలోని వివిధ గ్రామాల పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# గూడూరు శ్రీగురుపీఠంలో సాయినాథ విశేషపూజలు



**శివ్వంపేట సెప్టెంబర్ 18 (సిరి న్యూస్) :** జిల్లాలో మరో ఆధ్యాత్మిక కేంద్రంగా రూపాంతరం చెందిన గూడూరు శ్రీగురుపీఠంలో భక్తులు మొట్టమొదటి దత్తావదారులు శ్రీపాదవల్లభులు స్వామివారికి గురువారం అభిషేకం, అర్చనలు నిర్వహించడం జరిగినది. శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్టు పౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో దివ్యమూర్తులైన శ్రీదత్తాత్రేయ స్వామి, షిరిడి సాయినాథునికి భక్తులు విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించు కున్నారు. ఈసందర్భంగా శ్రీగురుపీఠం ట్రస్టు చైర్మన్ శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ శ్రీపాదవల్లభ స్వామి జననం పరమ పవిత్రమైనదని, శ్రీపాదవల్లభుల దర్శనం భాగ్యంతో పాటు రోజంతా స్వామివారి నామస్మరణ చేస్తే సర్వ అరిష్టాలు తొలగిపోతాయని ఆయన తెలిపారు. శ్రీసాయినాథ స్తవన మంజరి పూర్తి చేసిన రోజు అయినందున భక్తులు స్వామివారి దర్శనం చేసుకోవడం పూర్వ జన్మ సుకృతమని ఆయన అన్నారు.అనంతరం శ్రీగురుపీఠం ట్రస్టు తరుపున భక్తులకు అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈకార్య క్రమంలో శ్రీగురుపీఠం ట్రస్టు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కంటి చికిత్సకు అనూహ్య స్పందన

- వివిధ రుగ్మతలకు మహిళ లకు రాబోవు రోజులలో క్యాంప్ల నిర్వహణ




**నార్సింగి, సెప్టెంబర్ 18 (సిరి న్యూస్):** పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "స్వస్త్ నారి సషక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్వహించిన కంటి సమస్యల ప్రత్యేక క్యాంప్ కు అనూహ్య స్పందన లభించింది. మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రేఖ ఆధ్వర్యంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ రాజేష్ కుమార్ కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమున్న వారికి మందులను ఉచితంగా పంపిణీ చేసి శస్త్ర చికిత్స అవసరమున్న వారికి పెద్ద ఆసుపత్రుల కు వెళ్లి చికిత్స తీసుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ రేఖ మాట్లాడుతూ ప్రత్యేకంగా మహిళల కోసం "స్వస్త్ నారి సషక్త్ పరివార్ అభియాన్" ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు క్యాంపు నిర్వహిస్తామని తెలిపారు. 19 శుక్రవారం చర్మ వ్యాధి నిపుణులు, 23 శనివారం స్త్రీల సంభందిత వ్యాధుల నిపుణులు, 25 గురువారం చిన్న పిల్లల నిపుణులు, 27 శనివారం మానసిక వైద్య నిపుణులు, 29 సోమవారం చెవి ముక్కు గొంతు (ఈ.ఎన్.టి) నిపుణులు, 1 అక్టోబర్ దంత వైద్య నిపుణులు చేత క్యాంప్ నిర్వహించను న్నారని వివరించారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రేఖ తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు డా. వీర్ కుమార్, పీ.హెచ్.సీ వైద్యులు డా. రవి కుమార్, డా. వైశాలి, డా. సాయి కిరణ్, పీ.హెచ్.ఎన్ రేణుక, హెచ్.ఈ.ఓ శ్రీనివాస్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం



**చేగుంట సెప్టెంబర్ 18 (సిరి న్యూస్) :** చేగుంట మండలం బోనాల ఫీడర్ లో కొత్తగా విద్యుత్తు లైన్లు ఏర్పాటుకు, 132 కేవీ సబ్ స్టేషన్ లో, శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివే స్తున్నట్లు ఏడీఈ ఆదయ్య తెలిపారు. వెల్దుర్తి మండలం, చేగుంట, అనంతసాగర్ 33 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వివరించారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# మల్లుపల్లి పాఠశాలను సందర్శించిన మండల అధికారులు





**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 18 (సిరి న్యూస్) :** మండల కేంద్రంలోని మల్లుపల్లి ప్రాథమిక పాఠశాలను గురువారం రోజున ఎం.పీ.డీ.వో దామోదర్ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేసిన మండల విద్యాధికారి పుష్పవేణి పాఠశాలలోని మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాలలోని మధ్యాహ్న భోజన నాణ్యత అలాగే ఉపాధ్యాయుల విద్యాబోధన గురించి విద్యార్థులతో చర్చించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హనుమంతు, ఉపాధ్యాయురాలు మాధవి పాల్గొన్నారు.

# గ్రామంలో ప్రతి ఇంటికి ఆరు మొక్కలు పంపిణీ



**చేగుంట సెప్టెంబర్ 18 (సిరి న్యూస్) :** స్వచ్ఛత, పచ్చదనం, కార్యక్రమంలో భాగంగా చేగుంట మండలం పెద్ద శివనూర్ గ్రామంలో ప్రతి ఇంటికి 6 మొక్కలు హోమ్ సీడ్ ప్లాంటేషన్ కొరకై గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ ఆధ్వర్యంలో గ్రామం లో ఉన్న ప్రతి ఇంటికి ఆరు మొక్కలు పంపిణీ చేసారు, ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ ఓ బి సి మండల పార్టీ అధ్యక్షుడు అన్నం ఆంజనే యులు ఫీల్డ్అసిస్టెంట్ వెంకటేష్,నారా యణ,వెంకటేష్ దుర్గయ్య,సత్యనారా యణ,తదితరులు పాల్గొన్నారు

# తారా ప్రభుత్వ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం




**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 18 (సిరి న్యూస్) :** తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు, భాగ్య క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ బాలాజీ హాస్పిటల్స్, సంగారెడ్డి వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా విచ్చేసిన శ్రీ బాలాజీ హాస్పిటల్ ఎమర్జెన్సీ కేర్ హెడ్, సీనియర్ కన్సల్టెంట్ అయిన డాక్టర్ సయ్యద్ అక్బర్ మెడికల్ క్యాంపులో భాగంగా సిపిఆర్, ఫస్ట్ రెస్పాండర్స్ ప్రోగ్రాం, బర్నింగ్ కేసెస్, పాముకాటు, రోడ్డు యాక్సిడెంట్ కేసెస్ వంటి సమయాలలో ఏ విధంగా ప్రథమ చికిత్స చేసి బాధితులను రక్షించవచ్చు వివరంగా వివరించడం జరిగింది. ప్రధానంగా మనము తరచుగా రోడ్డు ప్రమాదాలకు గురైనప్పుడు గాని, హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు గానీ, పాములు కాటు వేసినప్పుడు గానీ ఏ పద్ధతుల ద్వారా ప్రథమ చికిత్స చేసి మనము సంబంధిత వ్యక్తులను కాపాడవచ్చు నో వివరించడం జరిగింది. తమ విద్యార్థులకు ఆయా సమయాలలో ఆరోగ్య విషయాలకు సంబంధించి వివిధ హాస్పిటల్స్ ద్వారా ఇటువంటి శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని ప్రిన్సిపల్ తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ జగదీశ్వర్, భాగ్య క్లబ్ కన్వీనర్ డాక్టర్ అశ్విని, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జ్యోష్న, డాక్టర్ వాణి, ఐ క్యూ ఏసి కన్వీనర్ డాక్టర్ మల్లిక, అధ్యాపకులు డాక్టర్ అనురాధ, డాక్టర్ వాణి, ఎన్సిసి అధికారి డాక్టర్ విజయ, ఇతర అధ్యాపక బృందము ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎన్సిసి క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత చేప పిల్లల పథకం వద్దు

- మత్స్య సొసైటీల ఖాతాల్లోనే నగదు బదిలీ చేయాలి
- లోకన బోయిన రమణ ముదిరాజ్



**పటాన్ చెరు, సెప్టెంబర్ 18 (సిరి న్యూస్) :**"ఉచిత చేప పిల్లల పథకానికి బదులుగా నేరుగా నగదు బదిలీ చేసి మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేయాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ సెల్ స్టేట్ కోకన్వీనర్ లోకన బోయిన రమణ ముదిరాజ్ అన్నారు. గురువారం ఆయన ఇక్కడ విడుదల చేసిన ఒక ప్రకటన లో ఈ మేరకు డిమాండ్ చేశారు. ప్రస్తుత ఉచిత చేప పిల్లల పంపిణీలో అవినీతి, నాణ్యత లోపాలు, ఆలస్యం కారణంగా మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ఈ విధానంలో అసలు లబ్ధిదారులు కాదని, మధ్యవర్తులు మాత్రమే లాభపడుతున్నారని ఆరోపించారు. చేప పిల్లల బదులుగా చెరువు మత్స్య సంఘాల ఖాతాలకు నేరుగా నగదు బదిలీ చేస్తే, సంఘాలు స్వయంగా నాణ్యమైన చేప పిల్లలు కొనుగోలు చేసి సమయానికి వదిలి, లాభాలను పెంచుకోవచ్చన్నారు. ప్రతి మత్స్యకార కుటుంబం నేరుగా లబ్ధి పొందుతుందన్నారు . మధ్యవర్తుల అవకతవకలకు ముగింపు కలుగుతుందన్నారు. రాష్ట్ర మత్స్య సంపద, ఎగుమతుల ఆదాయం పెరుగుతుందని రమణ ముదిరాజ్ అన్నారు. మత్స్యకారుల కుటుంబాలు అభివృద్ధి బాటలో పయనించే విధంగా వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం ప్రభుత్వ కర్తవ్యమని లోకనబోయిన రమణ ముదిరాజ్ స్పష్టం చేశారు



# నారాయణి షాపింగ్ మాల్ రెండవ బ్రాంచిని ప్రారంభించిన సినీనటి

**నారాయణఖేడ్ సెప్టెంబర్ 18 (సిరి న్యూస్) :** ఖేడ్,పట్టణ ప్రముఖ వస్త్ర వ్యాపార దిగ్గజం నారాయణి మెగా షాపింగ్ మాల్ రెండవ బ్రాంచ్ పట్టణంలోని బసవేశ్వర చౌక్ లో సినీ నటి నాగ దుర్గ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, గురువారం గణపతి పూజ చేసి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం ఎంపీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యాపారంలో దినదినాభివృద్ధి చెందుతూ కస్టమర్లకు క్వాలిటీ బట్టలను డిస్కౌంట్ రేట్లలో, మంచి ఆఫర్లు అందుబాటులో ఉంచారని నారాయణ షాపింగ్ మాల్ యాజమాన్యాన్ని కొనియాడారు.ఈ సందర్భంగా షాపింగ్ మాల్ నిర్వాహకులు అనంతం అండ్ బ్రదర్స్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల పెళ్లిళ్లకు,వివిధ ఫంక్షన్లకు పండగలకు అన్ని రకాల వస్త్రాలను సరసమైన ధరలకు అందుబాటులోకి తీసుకు రావడమే తమ ప్రధాన లక్ష్యమని, కేవలం 999 రూపాయల కొనుగోలుతో ఒక కూపన్ ఏర్పాటు చేసి డిసెంబర్ 31 లక్కీ డ్రాలో బంపర్ డ్రా కింద మూడు రోనాల్డ్ క్విడ్ కార్లను కస్టమర్లకు అందుబాటులో ఉంచామని ప్రజలు ఈ చక్కటి అవకాశాన్ని వినియోగించుకోవాలని చెప్పారు. ప్రారంభోత్సవంలో వివిధ పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు,నియోజకవర్గ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




# క్రీడలతో మానసిక ఉల్లాసం

- ఎంఈఓ నాగేశ్వర్ నాయక్
- చెస్ టోర్నమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, ఎండీఆర్ ఫౌండేషన్ కోఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్






**పటాన్ చెరు సెప్టెంబర్ 18 (సిరి న్యూస్):** క్రీడలతోనే మానసిక ఉల్లాసం లభిస్తుందని పటాన్ చెరు మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్ అన్నారు. పటాన్‌చెరు పట్టణ పరిధి లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జోనల్ లెవల్ చెస్ టోర్నమెంట్ కార్యక్రమంలో ఆయన ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ... చిన్నప్పటి నుంచే విద్యార్థుల కు క్రీడలు ఆటల గురించి అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యం అని అన్నారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, ఎం డీ ఆర్ ఫౌండేషన్ కోఫౌండర్ మాదిరి పృథ్వీ రాజ్ వివిధ జిల్లాల నుంచి వచ్చినటువంటి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ప్రిథ్వీరాజ్ విద్యార్థి జీవితంలో విద్య ఎంత ముఖ్యమో, క్రీడలు కూడా అంతే ముఖ్యమైనవి. ముఖ్యంగా చెస్ వంటి ఆలోచన క్రీడలు ఆలోచనా శక్తిని, క్రమ శిక్షణ ను, సామర్థ్యాన్ని పెంచుతాయన్నారు. ఈ వేదిక ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయి లో విజయం సాధించే క్రీడాకారులు మరింత ముందుకు రావాలని ఆశిస్తున్నట్లు తెలిపా రు. అనంతరం పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ, వారికి పూర్తి స్థాయి సహకారం అందిస్తానని హామీ



ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపల్, టీచర్లు, వివిధ కాలేజీల పీఈటీలు పాల్గొన్నారు.

# మోకాళ్ళపై నిల్చొని నిరసన



మెదక్ ప్రతినిధి:సెప్టెంబర్ 18(సిరి న్యూస్) : తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ లో పని చేస్తున్న డైలీ వైజ్, కాంటినిజెంట్ వర్కర్ల జేఏసి ఆధ్వర్యంలో వర్కర్లు గురువారం మెదక్ లోని హాస్టల్ వద్ద మోకాళ్ళ పై నిల్చొని తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డైలీ వేజెస్ వర్కర్స్ జిల్లా అధ్యక్షుడు దొడ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ 212 జీవో ను సవరించి 2014 నాటికి ఐదెండ్లు సర్వీస్ ఉన్న వారందరిని పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. పెండింగ్ వేతనాలు చెల్లించేందుకు ట్రెజరీ లకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త మెనూ పెరిగిన పనిభారానికి అనుగుణంగా కార్మికులను పెంచలన్నారు. పూర్తి కాలం పనిచేస్తున్న కార్మికులకు పూర్తి వేతనాలు ఇవ్వాలన్నారు. విద్యార్థులతో పాటు కార్మికులకు కూడా రెండు జతల యూనిఫాం, ఐడి కార్డులు ఇవ్వాలన్నారు. కార్మికులకు రూ 10 లక్షల ప్రమాద భీమా కల్పించాలని కోరారు.ఏండ్ల తరబడి అనేక సమస్యలతో సతమతమవుతున్నామని, వేంటనే సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం యూనియన్ ప్రధాన కార్యదర్శి సునంద కోశాధికారి మాధవి సలహాదారు నూనె శేఖర్ ఉపాధ్యక్షులు సువర్ణ సభ్యులు భూలక్ష్మి, జ్యోతి, పెంటమ్మ, రజిత, కిషన్, సురేష్,రమేష్ పాల్గొన్నారు.

# చేసిన అప్పులకు నిండు ప్రాణం బలి

- మరో ప్రాణం చికిత్స కోసం పోరాడుతుంది
- పురుగుమందు సేవించి భార్య భర్తలు ఆత్మాయత్నం
- చికిత్స పొందుతూ భర్త మృతి భార్య పరిస్థితి విషమం
- కొల్చారం పోతిరెడ్డిపల్లి గ్రామంలో విషాద ఛాయలు



కొల్చారం సెప్టెంబర్ 18 (సిరి న్యూస్) : కొల్చారం అప్పుల బాధతో భార్యాభర్తలు పురుగుల మందు సేవించి ఆత్మాయత్నం చేసుకున్న సంఘటన కొల్చారం మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది స్థానికుల పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన నిరుడీ నర్సింలు యశోద దంపతులు ఈనెల 14న ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుమందు సేవించారు అనంతరం అరుపులు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి చికిత్స నిమిత్తం మెదక్ ఆసుపత్రికి తరలించడంతో పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు గాంధీ ఆసుపత్రికి తరలించారు అక్కడ మూడు రోజులుగా చికిత్స పొందుతు బుధవారం రాత్రి భర్త నర్సింలు 41 మృతి చెందాడు భార్య యశోద పరిస్థితి విషమంగా ఉంది దంపతులు గత మూడు సంవత్సరాల క్రితం ఇద్దరు కుమార్తెల పెళ్లి చేశారు పెళ్లికి తీసిన అప్పులు ఐదు లక్షలు ఉండడంతో అప్పులు ఎలా తీర్చాలని మనస్థాపానికి గుర్రై ఆత్మహత్యానికి పాల్పరిడరని తెలుపుతున్నారు గ్రామంలో నరసింహులు అందరితో కలుపుగోలుగా ఉండేవారని తెలిపారు గ్రామంలో విషాద ఛాయల అలుముకున్నాయి పోలీసులు తండ్రి బాలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం పోతిరెడ్డిపల్లి గ్రామానికి తరలించారు కాంగ్రెస్ నాయకులు శేఖర్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ కుటుంబీకులను ఓదార్చారు

# గ్యాస్ కావాలంటే లైన్ కట్టాల్సిందే

- యూరియా తిప్పలు తీరలే..
- గ్యాస్ సిలిండర్ కోసం బారులే..
- వినియోగదారుల మండిపాటు





మెదక్ సెప్టెంబర్18 (సిరిన్యూస్) : యూరియా తిప్పలు తీరనేలేవు మళ్లీ గ్యాస్ కోసం బారులు తీరాల్సిన పరిస్థితి ఏర్పడిందని వినియోగదారులు మండిపడుతున్నారు. యూరియ కోసం వరుసలో చెప్పులు చూశాం. కానీ కొత్తగా మళ్ళీ గ్యాస్ సిలిండర్ సమస్య వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తుంది. నాలుగు రోజులుగా గ్యాస్ కొరత మూలంగా మెదక్ జిల్లా కేంద్రంలోని భారత్ గ్యాస్ ఏజెన్సీ వద్ద గ్యాస్ సిలిండర్లు పెట్టి వినియోగదారులు గురువారం బారులు తీరారు.బుక్ చేసిన సిలిండర్ ఇంటికి రాకపోవడంతో సుమారు 100 మంది వరకు వినియోగదారులు గ్యాస్ సిలిండర్లతో పాటు ఏజెన్సీ వద్దకు వచ్చి ఉదయం నుంచే బారులు తీరారు. గంటల పాటు క్యూలో నిలిచిన వినియోగదారులు తమ వెంట తెచ్చుకున్న గ్యాస్ సిలిండర్లు క్యూలో పెట్టారు.గ్యాస్ లేకుండా వంట చేయడం కష్టం కాబట్టి ఎలాగైనా గ్యాస్ తీసుకోవాలని చాలా మంది వచ్చి క్యూలో ఉండాల్సిన పరిస్థితి జిల్లా కేంద్రంలో నెలకొంది.రాష్ట్రంలో ఇప్పటికే యూరియా కోసం బారులు తీరిన క్యూ లైన్లు కనిపిస్తున్న తరుణంలో గ్యాస్ కోసం బారులు తీరిన ప్రజలను చూసి షాక్ అవుతున్నారు. లారీల స్టైక్ వల్ల గ్యాస్ రాలేదని, కర్నూల్ నుంచి లోడ్ తెప్పిస్తున్నట్లు ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు.

# బీఎల్ఓలకు శిక్షణ తరగతులు

చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 18 (సిరిన్యూస్) : చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఓటర్ నమోదు శిక్షణ తరగతులు మండల తహసిల్దార్ మాలతి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల బిఎల్ఓ లకు ఓటర్ నమోదు పేర్లు, చిరునామా మార్పు సవరణలపై అవగాహన కల్పించారు. ఫామ్ నెంబర్,6,7 తో ఓటర్ కార్డు పై ఏవైనా తప్పులు ఉంటే మార్పులు చేసుకోవచ్చని తహసిల్దార్ సూచించారు. నూతన ఓటర్ నమోదు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మాలతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు వివిధ గ్రామాల బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీడీవో కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు



చిన్నశంకరంపేట సెప్టెంబర్ 18 (సిరి న్యూస్) :మండలంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని జడ్పీ సీఈఓ ఎల్లయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు అలాగే మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీల పారిశుద్ధ్య పనితీరు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్, ఎం.పీ.వో గిరిజారాణి, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.